TGTEL/26/A4015

# తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 27 ఆదివారం, సెప్టెంబర్, 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 141 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ మంజీరా
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ మంజీరా
మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
98496 38320

# 'కాంగ్రెస్ లక్ష్యమేంటో బయటపడింది'

## రేవంత్ 'గాంధీ పరివార్'పై బీజేపీ ఫైర్

- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ విమర్శలు
- కాంగ్రెస్ లక్ష్యం గాంధీ కుటుంబాన్ని అధికారంలోకి తేవడమేనని ఆరోపణ
- రేవంత్ వ్యాఖ్యల వీడియోను 'ఎక్స్'లో పంచుకున్న భండారీ
- ఎమర్జెన్సీ, 1984 అల్లర్ల వంటి అంశాల ప్రస్తావన
- నిలంబూర్‌లో బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకుంటూ రేవంత్ వ్యాఖ్యలు

మిగతా 2 లో

# మధ్యంతర ఎన్నికల తర్వాత ఇరాన్‌పై మళ్లీ దాడులు

న్యూయార్క్: హోర్ముజ్ జలసంధి రీఓపెనింగ్ అంశంపై ఇరాన్ తాజాగా ఏడు రోజుల శాంతి ప్రతిపాదన చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్(ణశీఋశ్రీ్స ుతీబఎ) వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికల తర్వాత మళ్లీ ఇరాన్‌పై దాడులు చేసే అవకాశాలు ఉన్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే ఆ వ్యాఖ్యలకు చెందిన రిపోర్టును వాల్‌స్ట్రీట్ జర్నల్ రాసింది. ఖతార్ మధ్యవర్తుల ద్వారా అమెరికాకు తమ శాంతి ప్రణాళిక తెలియజేసినట్లు ఐక్యరాజ్యసమితి ప్రసంగంలో ఇరాన్ మంత్రి అబ్బాస్ అరగాచీ తెలిపారు. ఏడు రోజల శాంతి ఒప్పందం తర్వాత హోర్ముజ్‌ను తెరుస్తామని, ఆ తర్వాత ప్రాంతీయ పోరాటం ఆగుతుందని మంత్రి అరగాచీ తన ప్రతిపాదనలో పేర్కొన్నారు. ఒకవేళ అమెరికా ఆ ప్రతిపాదనకు ఓకే చెప్పకపోయినా, తాము ఆ పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు అరగాచీ చెప్పారు. ఒకవైపు అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు జరుగుతున్నా.. ట్రంప్ మాత్రం మళ్లీ దాడులకు ప్లాన్ వేసినట్లు తెలుస్తోందని రిపోర్టులో రాశారు.

# ఏపీ, కర్ణాటక పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును

## ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారు: జగదీశ్ రెడ్డి

తెలంగాణ మంజీరా న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని, సాగు, తాగునీటితో పాటు విద్యుత్ రంగంలోనూ అరాచకం సృష్టిస్తోందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎప్పుడూ డైవర్షన్ డ్రామాలు ఆడుతుంటారని దుయ్యబట్టారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని, ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఏపీ, కర్ణాటక ప్రభుత్వాల పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారని దుయ్యబట్టారు. ఇక యాదాద్రి పవర్ ప్లాంట్‌పై కాంగ్రెస్ నేతలు

మిగతా 2 లో

# హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు..

## కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానికి ఒవైసీ లేఖ

హైదరాబాద్ జీపీఓ హోదా తగ్గింపు ప్రతిపాదనను విరమించుకోవాలని కేంద్రానికి ఒవైసీ లేఖ జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి 'బీ'కి మార్చడాన్ని వ్యతి రేకించిన హైదరాబాద్ ఎంపీఇది వందేళ్ల చారిత్రక సంస్థ అని, పనిభారం అధికమని లేఖలో వెల్లడితెలంగాణలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో ఇక్కడే ఉందని గుర్తు చేసిన అసద్‌కేంద్ర మంత్రులు పెమ్మసాని, సింధియా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

మిగతా 2 లో

# తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఐలమ్మ నిలువెత్తు రూపం

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేస్తూ... తెలంగాణ తెగువకు, ధిక్కార స్వరానికి ఆమె నిలువెత్తు రూపమని కొనియాడారు. నాటి రాచరిక వ్యవస్థను ధైర్యంగా ఎదిరించి, రైతాంగ హక్కుల కోసం పోరాడిన ధీర వనిత అని ప్రశంసించారు. అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆమె ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. కేవలం భూస్వాములను వ్యతిరేకించడమే కాకుండా, అప్పట్లోనే చట్టాల పరిధిలో కోర్టుల ద్వారా న్యాయం పొంది ఆమె ప్రజాస్వామిక నిబద్ధతను చాటుకున్నారని కేసీఆర్ గుర్తుచేశారు. ఐలమ్మ పోరాట పటిమ నేటి యువతకు ఎప్పుడూ ఆదర్శనీయమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె స్ఫూర్తి చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. తాను చేపట్టిన శాంతియుత మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ ఆమె పోరాట స్ఫూర్తి అంతర్భాగంగా ఉందన్నారు. చాకలి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామని కేసీఆర్ వెల్లడించారు. ఐలమ్మ ఆశయాల సాధనే ధ్యేయంగా తాము అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో మహిళా, శిశు సంక్షేమంతో పాటు రైతాంగం, సబ్బండ కులాల అభ్యున్నతికి ఎన్నో విప్లవాత్మక పథకాలను అమలు చేశామని తెలిపారు. కులవృత్తులకు పునరుజ్జీవం పోసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా తెలంగాణ ఆత్మగౌరవాన్ని మహోన్నతంగా నిలబెట్టామని, ఆనాడు తాము సాధించిన ప్రగతి నేడు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

# సీఎం విజయ్ నటనను ఇంకా ఆపలేదు: స్టాలిన్

- సీఎం విజయ్‌పై మాజీ సీఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు
- ప్రజల ముందు విజయ్ నటన ఇంకా కొనసాగుతోందని ఎద్దేవా
- డీఎంకే పథకాలకే పేర్లు మార్చి అమలు చేస్తున్నారని ఆరోపణ
- సీఎం పదవికి తగిన హుందాతనం చూపాలని హితవు

# ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం..

## నా ఫాంహౌస్ కబ్జా భూమి కాదు: కవిత

తెలంగాణ మంజీరా న్యూస్ :

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిని దింపుతామన్న కవితరాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని విమర్శలు ఆస్తులకు సంబంధించిన ప్రతి వివరం అఫిడవిట్లో క్లియర్ గా ఉందని వెల్లడిఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో తాము నిలవబోతున్నట్లు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున అధికారికంగా అభ్యర్థిని బరిలోకి దించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఇదే సమయంలో ఫిరాయింపు రాజకీయాలపై మండిపడిన ఆమె... ఒక పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి, వేరే పార్టీలోకి వెళ్లి ఎంపీగా పోటీ చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని దానం నాగేందర్ తీరును పరోక్షంగా తప్పుబట్టారు. ఇక కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ జాబితా సవరణపై స్పందిస్తూ... కేవలం క్లరికల్ తప్పుల పేరుతో ఓట్లు తొలగిస్తున్నారని విమర్శలున్నాయని, బీజేపీని ప్రసన్నం చేసుకునేలా ఈ కుట్ర జరుగుతోందన్న చర్చ ప్రజల్లో నడుస్తోంది

# విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం'

## ఈ నెల 30న చంద్రబాబు చేతుల మీదుగా పట్టాలు

తెలంగాణ మంజీరా న్యూస్

ఈ నెల 30న విజయవాడలో ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ24,057 కుటుంబాలకు సంపూర్ణ యాజమాన్య హక్కులురూ.9800 కోట్ల విలువైన భూములపైపేదలకు అధికారందశాబ్దాల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కూటమి ప్రభుత్వం8 నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు ప్రయోజనం

మిగతా 2 లో

# 'కాంగ్రెస్ లక్ష్యమేంటో బయటపడింది

తెలంగాణ మంజీరా న్యూస్ : మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన 'గాంధీ పరివార్-సంఘ్ పరివార్' వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారితీశాయి. కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు కోసం జరుగుతున్న రాజకీయ పోరు ఈ రెండు పరివార్ల మధ్యేనని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను భండారీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. రేవంత్ 'గాంధీ పరివార్' కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు.'కాంగ్రెస్ లక్ష్యం అదే' అంటూ ఆరోపణరేవంత్ వ్యాఖ్యలు కాంగ్రెస్ రాజకీయ లక్ష్యాన్ని బయటపెట్టాయని భండారీ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం గాంధీ కుటుంబాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల సంఘం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాల కంటే కుటుంబ రాజకీయాలకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు.గాంధీ-వాద్రా కుటుంబ పాలన అంటూ విమర్శలు గుప్పించిన భండారీ పలు చారిత్రక, రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ఎమర్జెన్సీ, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లు, 26/11 ముంబయి ఉగ్రదాడుల సమయంలో భారత స్పందన వంటి అంశాలను ఆయన గుర్తుచేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం, దేశ ఆర్థిక పరిస్థితి, పేదరికం వంటి అంశాలపైనా వ్యాఖ్యలు చేశారు.అసలు రేవంత్ ఏం అన్నారు?నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు అందుకున్న సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ భవిష్యత్తు కోసం 'గాంధీ పరివార్', 'సంఘ్ పరివార్' మధ్య పోరు జరుగుతోందని అన్నారు. గాంధీ కుటుంబానికి చెందిన పలువురు దేశం కోసం త్యాగాలు చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే తనకు మిగిలిన రాజకీయ లక్ష్యమని కూడా చెప్పారుఈ వార్త మీకు నచ్చిందా?..

## ఏపీ, కర్ణాటక పెద్దల ఆజ్ఞలను పాటిస్తూ ఇక్కడి నాణ్యమైన బొగ్గును

### ఆ రాష్ట్రాలకు తరలిస్తున్నారు: జగదీశ్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సిమెంట్ పరిశ్రమలకు అవసరమైన యాష్ (బూడిద) అవసరాలను దృష్టిలో ఉంచుకునే దాన్ని దామరచర్లలో ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ఎండిపోతున్న పొలాలు సీఎం రోజువారీ డ్రామాలతో పండవని, ఇప్పటికైనా అనవసరపు పనులు మాని పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు.పాలిచ్చే ఆవులాంటి ట్రాన్స్‌కోను తన సన్నిహితులకు కట్టబెట్టేందుకు సీఎం రేవంత్ కుట్ర పన్నుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. దేశంలో ఢిల్లీ, ముంబై, ఒడిశా వంటి ప్రాంతాల్లో విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించిన చోట ప్రజలపై విపరీతమైన భారం పడిందని అన్నారు. కేసీఆర్ మీద ఎంత ఒత్తిడి ఉన్నా నాటి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్‌పరం చేయలేదని, కానీ ప్రస్తుత సర్కార్ మాత్రం కమీషన్లకు ఆశపడి ట్రాన్స్‌కో లక్షల కోట్ల ఆస్తులను కారుచౌకగా అమ్మేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో ట్రాన్స్‌కో ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ప్రశ్నించిన అధికారులపై ఏసీబీ కేసుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ తీవ్రంగా పోరాడుతుందని హెచ్చరించారునాటి సీఎం కేసీఆర్ చొరవతోనే తెలంగాణ చీకట్ల నుంచి వెలుగులోకి వచ్చిందని కొనియాడారు. అసాధ్యమనుకున్న 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను కొన్ని నెలల వ్యవధిలోనే అన్ని వర్గాలకు అందించిన ఘనత బీఆర్ఎస్‌దేనని స్పష్టం చేశారు. కేవలం ట్రాన్స్‌కోపైనే రూ.36 వేల కోట్లు వెచ్చించి, ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిచినా మరో మార్గం ద్వారా అనుసంధానించే అధునాతన గ్రిడ్ వ్యవస్థను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

## హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు..

### కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానికి ఒవైసీ లేఖ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మంజీరా న్యూస్ :

హైదరాబాద్ నగరానికి చారిత్రక వారసత్వంగా ఉన్న హైదరాబాద్ జనరల్ పోస్టాఫీస్ (జీపీఓ) హోదాను తగ్గించాలన్న ప్రతిపాదనను తాము వ్యతిరేకిస్తున్నట్టు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని కోరుతూ కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలకు ఆయన శనివారం లేఖ రాశారు.హైదరాబాద్ జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి గ్రూప్ 'బీ'కి మార్చడంతో పాటు, హైదరాబాద్ సిటీ డివిజన్‌లో విలీనం చేయాలని ఇటీవల వచ్చిన ప్రతిపాదన సరికాదంటూ ఒవైసీ తన లేఖలో ప్రస్తావించారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ సంస్థ హోదాను తగ్గించడం అన్యాయమని, ఏకపక్ష నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. జీపీఓ ఉద్యోగుల నుంచి తనకు అందిన వినతిపత్రాన్ని కూడా ఈ లేఖకు జతపరిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జీపీఓ ప్రాముఖ్యతను ఒవైసీ వివరించారు. "హైదరాబాద్ జీపీఓ అత్యధిక పనిభారం కలిగిన ముఖ్యమైన సంస్థ. హైదరాబాద్ హెడ్ పోస్టాఫీస్ పరిధిలోని మొత్తం మెయిల్ కార్యకలాపాల్లో జీపీఓ వాటా గణనీయంగా ఉంది. దీని డెలివరీ పరిధి కూడా నిరంతరం విస్తరిస్తోంది. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో (తపాలా స్టాంపుల సేకరణ, పోస్టల్ చరిత్ర పరిశోధన) ఇక్కడే ఉంది" అని ఆయన పేర్కొన్నారు.తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఈ చారిత్రక సంస్థకు మహానగరంలో ఎంతో ప్రాధాన్యత ఉందని, లక్షలాది మందికి తపాలా సేవలు అందిస్తోందని ఒవైసీ గుర్తుచేశారు. ప్రజల ప్రయోజనాలను, సంస్థ వారసత్వ గుర్తింపును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర మంత్రులు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీపీఓ హోదా తగ్గింపు, విలీనం ప్రతిపాదనలను రద్దు చేసి, చీఫ్ పోస్ట్‌మాస్టర్ ఆధ్వర్యంలో స్వతంత్ర గ్రూప్ 'ఏ' సంస్థగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం విజయ్ నటనను ఇంకా ఆపలేదు: స్టాలిన్

తెలంగాణ మంజీరా న్యూస్ : మొదటిపేజీ తరువాయి

తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్‌పై మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కే. స్టాలిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సినిమాలకు స్వస్తి పలికినప్పటికీ, ప్రజల ముందు విజయ్ ఇంకా నటిస్తూనే ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఒక పోస్ట్ చేశారు.మధురాంతకం అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో విజయ్ నటనను తాను ప్రత్యక్షంగా చూశానని స్టాలిన్ పేర్కొన్నారు. డీఎంకేను ఒక దుష్టశక్తిగా, టీవీకేను పవిత్ర శక్తిగా విజయ్ అభివర్ణించడం హాస్యాస్పదమని విమర్శించారు. విజయ్ ప్రభుత్వ హయాంలో పరిపాలన పూర్తిగా విఫలమైందని, రాష్ట్రంలో విద్యుత్ కోతలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పాల కొరత, శాంతిభద్రతల క్షీణత వంటి సమస్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. గత డీఎంకే ప్రభుత్వ పథకాలకే పేర్లు మార్చి టీవీకే ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన మండిపడ్డారు.జెమ్ గ్రానైట్స్ ఛైర్మన్ ఆర్. వీరమణికి సంబంధించిన పోక్సో కేసులో డీఎంకేపై విజయ్ చేస్తున్న ఆరోపణలు కేవలం నిరాధారమని స్టాలిన్ కొట్టిపారేశారు. ఈ విషయంపై తాను ఇప్పటికే అసెంబ్లీలో స్పష్టమైన వివరణ ఇచ్చానని గుర్తుచేశారు.

# ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

### ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ, డీఎంహెచ్‌వో డా. బి. రాజారెడ్డి.

తెలంగాణ మంజీరా న్యూస్ :

ప్రపంచ బదిరుల దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని శ్రీ వెంకటేశ్వర బదిరుల పాఠశాలలో వినికిడి లోపం గల విద్యార్థులకు ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మెడికవర్ హాస్పిటల్, హంటర్ రోడ్, వరంగల్ వారి సహకారంతో శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ వినికిడి లోపం ఉన్న విద్యార్థులకు సమాన ఆరోగ్య సేవలు, విద్యా అవకాశాలు, న్యాయ సహాయం, వారి హక్కులపై అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. వినికిడి లోపం అడ్డంకి కాదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవంతో జీవించే హక్కు ఉందనే సందేశాన్ని సమాజంలోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.వినికిడి లోపం గల వ్యక్తులతో సమర్థవంతమైన సంభాషణకు సంకేత భాష కీలకమని తెలిపారు. సాధారణ ప్రజల్లో సంకేత భాషపై అవగాహన పెంచేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రాథమిక సంకేత భాష బోధనకు జిల్లా విద్యాశాఖాధికారి సహకారంతో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సాధారణ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ఇతర వర్గాలు సంకేత భాష ద్వారా వినికిడి లోపం గల వ్యక్తులతో సులభంగా సంభాషించగలిగేలా అవగాహన కల్పించడం ద్వారా సమగ్ర సమాజ నిర్మాణానికి దోహదపడుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగజన్ కౌశల్ వికాస్ ద్వారా దివ్యాంగులకు నైపుణ్య శిక్షణ, దివ్యాంగజన్ రోజ్‌గార్ సేతు ద్వారా ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. దివ్యాంగులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఆధారిత జీవనం వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.శిబిరంలో ఈఎన్‌టీ, ఆడియోమెట్రీ, కంటి, మధుమేహం, జనరల్

ఫిజిషియన్, దంత, రక్త సంబంధిత పరీక్షలను నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు వైద్యుల సూచనల మేరకు మందులు అందించారు. ఆరోగ్య పరిరక్షణపై వైద్యులు అవగాహన కల్పించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు.కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. బి. రాజారెడ్డి, డా. అప్పయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ పి. శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ, డా. అనితారెడ్డి, న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ లో పోటీ చేస్తాం..

### నా ఫాంహౌస్ కబ్జా భూమి కాదు: కవిత

మొదటిపేజీ తరువాయి

ఆమె ఆరోపించారు.ఆదిలాబాద్ రిమ్స్‌లో వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోవడంతన ఫామ్‌హౌస్‌పై వస్తున్న ఆరోపణలను కవిత పూర్తిగా ఖండించారు. తనది ఎలాంటి కబ్జా భూమి కాదని, ఇనాం లేదా అసైన్డ్ భూమి అంతకంటే కానేకాదని స్పష్టం చేశారు. తన ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో కూడా లేదని స్పష్టం చేస్తూ... తన ఆస్తులకు సంబంధించిన ప్రతి వివరమూ ఎన్నికల అఫిడవిట్లోనే స్పష్టంగా పేర్కొన్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై, ఇతర ప్రతిపక్ష నేతలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ఫామ్‌హౌస్‌లకు వెళ్లిన పెద్దలు అప్పట్లో ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు.కారు.అత్యంత బాధాకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలు గాడితప్పుతున్నాయని, ప్రభుత్వం వాటిని తక్షణమే చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. నిమ్స్, నీలోఫర్ వంటి పెద్ద ఆసుపత్రులలో మంత్రులు స్వయంగా ఫోన్ చేసినా బెడ్లు దొరకని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 11 రకాల ఆరోగ్య పథకాలకు కనీస బడ్జెట్ కేటాయించలేదని, ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని దుయ్యబట్టారు.ప్రభుత్వ ఆసుపత్రులను మంత్రులు పట్టించుకోవడం మానేశారని విమర్శించిన కవిత... జిల్లాల కలెక్టర్లు క్రమం తప్పకుండా హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేయాలని సూచించారు. తాము కూడా తెలంగాణ రక్షణ సేన తరఫున ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి పరిస్థితులను మదింపు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇన్ని పసిమొగ్గలు రాలిపోతుంటే... తెలంగాణను సింగపూర్, డల్లాస్ చేస్తామని సీఎం, మంత్రులు ఎలా గొప్పలు చెప్పుకుంటారని నిలదీశారు. ఐటీడీఏకు కేంద్రం నుంచి వచ్చిన నిధుల్లో ఏకంగా 70 శాతం నిధులను ఖర్చు చేయకుండా వృథా చేశారని ఆరోపించారు. కోఠి ఆసుపత్రిలో మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తామన్న ప్రతిపాదనను గత బీఆర్ఎస్ హయాంలోనే అడ్డుకున్నారని గుర్తుచేశారు

## విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం'

### ఈ నెల 30న చంద్రబాబు చేతుల మీదుగా పట్టాలు

మొదటిపేజీ తరువాయి

పేదలకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు కల్పించే బృహత్తర కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా నగరవాసులను వేధిస్తున్న ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కీలక ముందడుగు వేసింది. విశాఖపట్నంలో ఇటీవల విజయవంతంగా నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమ స్ఫూర్తితో, ఇప్పుడు విజయవాడలో భారీ ఎత్తున ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీకి సిద్ధమైంది. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 24,057 కుటుంబాలకు సంపూర్ణ హక్కులతో కూడిన పట్టాలను అందించనున్నారు.విజయవాడలో ప్రతి ఎన్నికల్లోనూ ప్రధాన అజెండాగా మారుతున్న ఇళ్ల పట్టాల సమస్యకు కూటమి సర్కార్ చరమగీతం పాడుతోంది. దశాబ్దాల క్రితం అందించిన ఎన్టీఆర్ పట్టాలకు చట్టబద్ధత కల్పిస్తూ, వాటిపై లబ్ధిదారులకు పూర్తి యాజమాన్య హక్కులను కట్టబెడుతోంది. ఈ కార్యక్రమం ద్వారా సుమారు రూ. 9,800 కోట్ల విలువైన 617 ఎకరాల భూమిపై పేద, మధ్య తరగతి కుటుంబాలకు అధికారం లభించనుంది. దీనివల్ల ఒక్కో కుటుంబానికి సుమారు రూ. 40 లక్షల నుంచి రూ. 45 లక్షల వరకు లబ్ధి చేకూరనుంది. ముఖ్యంగా, విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో కొండలపై ఇళ్లు నిర్మించుకున్న వారి చిరకాల స్వప్నం ఈ కార్యక్రమంతో నెరవేరబోతోంది. తమ ఇళ్లకు శాశ్వత భద్రత, భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కొండ ప్రాంత నివాసితులు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు.ఇటీవల జరిగిన జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశంలోనూ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ప్రతినిధులు ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం వేగంగా స్పందించి, ఇప్పుడు 29.86 లక్షల చదరపు గజాల స్థలంపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తోంది. క్రమబద్ధీకరణ చేస్తున్న భూముల మార్కెట్ విలువ దాదాపు రూ. 24,297 కోట్లుగా ఉంటుందని అంచనా.ఈ పట్టాల పంపిణీ ద్వారా ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు, కృష్ణా జిల్లాలోని గన్నవరం సహా మొత్తం 8 నియోజకవర్గాల్లోని 15 మండలాల ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీలు 12,093, ఓసీలు 6,130, ఎస్సీలు 4,546, ముస్లిం బీసీలు 955, ఎస్టీలు 333 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నాయి.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

### ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

తెలంగాణ మంజీరా న్యూస్ :

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ నూట ముప్పై ఒకటవ జయంతి వేడుకలను రజక సంఘం మండల అధ్యక్షులు నిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, స్థానిక కౌన్సిలర్, ప్రజాప్రతినిధులు పాల్గొని, ఆమె చేసిన పోరాటాలను వరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, తెగువ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యంగా యువత చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను తెలుసుకుని, ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం ఎంతో గొప్పదని, మహిళలు సైతం హక్కుల కోసం పోరాడేలా ఆమె చైతన్యం కల్పించారని వక్తలు అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అంతటి పుష్పలత, స్థానిక కౌన్సిలర్లు గాజుల రాజమల్లయ్య, కందునూరి సమతకుమార్, ఉట్ల వరప్రసాద్, రజక సంఘం మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్, గరిగే శోభ రాణి శ్రీనివాస్, గాదాసు మంజుల రవీందర్, తొర్రి కొండ ప్రభాకర్, అమిరి శెట్టి శ్రావణి రాకేష్, బిఆర్ఎస్ నాయకులు పారుపల్లి గుణపతి, మాజీ ఎంపిటిసి సూర శ్యామ్, బాపురావు, రజక సంఘం అధ్యక్షులు నిట్టూరి మైసయ్య, నిట్టూరి అర్జున్,నిట్టూరి సతీష్, చాతల శివ, నిట్టూరి సంపత్, నిట్టూరి దీపక్, రాజు,రజక సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## భూమి, సమానత్వం కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

తెలంగాణ మంజీరా న్యూస్ :

భూమి కోసం, సమానత్వం కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జునసాగర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1895లో వరంగల్ జిల్లా కిష్టాపురంలో జన్మించిన చాకలి ఐలమ్మ పేదల భూమి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. అప్పటి దేశ్‌ముఖ్‌లకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన వీరవనితగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. దొరల గడీలను ఎదిరించి సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో చేరి పేద ప్రజల సంక్షేమం కోసం చాకలి ఐలమ్మ కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. ఆమె స్ఫూర్తి, పోరాట పటిమ, సమానత్వం కోసం చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, ఐలమ్మ ఉత్సవాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ, భవన నిర్మాణ కమిటీ సభ్యులు రాములు,చెన్నయ్య, సత్తయ్య, సునీత, జిల్లా ఎన్జీవో ప్రతినిధులు మురళి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ బి. చంద్రశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో మోతీలాల్, కార్యాలయ సిబ్బంది తదితరులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఖరీఫ్ పంటల కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

# అక్టోబర్ 1లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## టోకెన్ విధానం పారదర్శకంగా అమలు చేయాలి అదనపు కలెక్టర్ సంగీత

**సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :**

ఖరీఫ్ (వానాకాలం) సీజన్ 2026--27లో రైతుల నుంచి పంటల కొనుగోళ్లను పకడ్బందీ ప్రణాళికతో చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సంగీత సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఖరీఫ్ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నవంబర్ మాసం నుంచి వరి ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, పరికరాలు, గన్నీ సంచులు తదితరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.జిల్లాలో 227 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో దొడ్డు రకం ధాన్యానికి 196 కేంద్రాలు, సన్న రకం ధాన్యానికి 31 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో 97, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 97, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 31, ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఒకటి, మెప్మా ఆధ్వర్యంలో ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1లోగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వెంటనే రిజిస్టర్‌లో నమోదు చేసి టోకెన్ జారీ చేయాలని సూచించారు. టోకెన్ విధానాన్ని పూర్తిగా పారదర్శకంగా అమలు చేయడంతో పాటు, రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు సంబంధించి కాంట్రాక్టర్లు ఒప్పందం ప్రకారం అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచేలా చూడాలని, అన్ని వాహనాలకు జీపీఎస్ పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోళ్లకు అనుగుణంగా అవసరమైన గన్నీ సంచులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. 3,348 టార్పాలిన్లు, 2 ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు, 37 గ్రెయిన్ కాలిపర్లు, 252 తేమ కొలిచే యంత్రాలు, 276 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 35 హస్క్ రిమూవర్లు, 2 డ్రైయర్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. అవసరమైన చోట వీటిని అందుబాటులో ఉంచి కొనుగోళ్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. వరి ధాన్యం కొనుగోలులో ఎఫ్ఏక్యూ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, రైతులకు సత్వరంగా నగదు చెల్లింపులు జరిగేలా ఓపీఎంఎస్‌లో వివరాలను వేగంగా నమోదు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు విధుల్లో నిర్లక్ష్యం వహించారనే ఫిర్యాదులు రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులు తెలిపారు. సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,441, గ్రేడ్--ఏ రకానికి రూ.2,461 మద్దతు ధర ఉండగా, అర్హత కలిగిన సన్న రకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ వర్తిస్తుంది. దీంతో సన్న రకం గ్రేడ్--ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,961 వరకు లభించనుంది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బాలసరోజ , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

# సోమేశ్వరవాడలో భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రోత్సవాల ముగింపు కార్యక్రమం

**తెలంగాణ మంజీరా ప్రతినిధి**

సంగారెడ్డి పట్టణంలోని సోమేశ్వరవాడలో సోమేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రోత్సవాలు ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ముగిశాయి. సెప్టెంబర్ 14న ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం గణపతికి అభిషేకం, ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. సాయంత్రం భజనలు, భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.ఈ నెల 19న నిర్వహించిన గణపతి హోమం, ప్రసాద వితరణ, అన్నసంతర్పణ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రుల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక ప్రవచనాలను నిర్వహించారు.ముగింపు రోజున నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు . ఈ సందర్భంగా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కాలనీవాసులు, భక్తులు, యువతకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

## కాలినడకన, ఆటోలో తిరుగుతూ ఊరేగింపులను పర్యవేక్షించిన జగ్గారెడ్డి

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

సాయంత్రం 4 గంటలకు మొదలుకుని తెల్లవారుజామున 6 గంటల వరకు స్వయంగా నిమజ్జన వేడుకలను పర్యవేక్షించిన జగ్గారెడ్డిసంగారెడ్డి నియోజకవర్గ ప్రజల పక్షాన రూ 21 లక్షలకు చైతన్య యువజన సంఘం లడ్డూ ను వేలం లో దక్కించుకున్న జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాల ఊరేగింపులను జగ్గారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.ఊరేగింపు మార్గాల్లో కాలినడకన, ఆటోలో తిరుగుతూ పరిస్థితులను పరిశీలించిన జగ్గారెడ్డి.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా తనదైన శైలిలో చర్యలు చేపట్టారు. పోలీసు, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించారు.నిమజ్జనోత్సవాల్లో జగ్గారెడ్డి తన భార్య నిర్మల, కుమార్తె జయ చైతన్య రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డితో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. భక్తులతో మమేకమవుతూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.శుక్రవారం రాత్రి నుంచి ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాలను శనివారం తెల్లవారుజామున 6 గంటల వరకు కింది బజార్ చెరువు వద్ద జగ్గారెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాలు వరుసగా నిమజ్జనం అయ్యేలా అధికారులు, నిర్వాహకులతో సమన్వయం చేశారు.రూ.21 లక్షలకు లడ్డూ వేలం సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల పక్షాన చైతన్య యువజన సంఘం నిర్వహించిన లడ్డూ వేలంలో జగ్గారెడ్డి పాల్గొని రూ.21 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. నియోజకవర్గ ప్రజల తరఫున ఈ లడ్డూను వేలంలో పొందినట్లు ఆయన తెలిపారు.నిమజ్జన వేడుకల్లో ప్రముఖ గాయకుడు జంగి రెడ్డి ఆలపించిన భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, బ్యాండ్ ట్రూప్స్ ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భక్తుల సందడి నెలకొనగా, ఉత్సవ వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి.

# కంగ్టిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :**

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల కేంద్రమైన కంగ్టిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, స్థానిక తహశీల్దార్, ఎస్.ఐ, గ్రామ సర్పంచ్, రజక సంఘం నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మను స్మరించుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రజక సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సావిత్రి సిద్ధిరాములు మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం, హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మహిళలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రజక సంఘం నాయకులు, యువత, గ్రామస్తులు పాల్గొని ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు..

## ఆశయ సాధనకు కృషి చేయాలి సర్పంచ్ కస్తూరి

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. రజక సంఘం అధ్యక్షుడు గుడికందుల శివకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గుడికందుల బాబు, గూడెల్లి సదానందం, గూడెల్లి రాకేష్, నగునూరి రవీందర్, బండి శంకర్, గుడికందుల రాకేష్, పంజాల సదానందం, మండల సాయిబాబా, యువజన సభ్యులు గూడెల్లి విజయ్, అజయ్, సాత్విక్, శరత్, నగేష్, వెంకటేష్, సన్నీ, బన్నీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్లుగా భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు

## చెన్నకేశవ నగర్‌లో ఘనంగా వేడుకలు.

### పుష్పాలంకరణతో ముస్తాబైన వినాయక మండపం

**తెలంగాణ మంజీరా ప్రతినిధి సంగారెడ్డి**

సంగారెడ్డి పట్టణం చెన్నకేశవ నగర్‌లో శ్రీ చెన్నకేశవ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కాలనీవాసులు ప్రత్యేక ఉత్సాహంతో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయక మండపాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి, అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీవాసులతో పాటు మహిళలు, వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి పూజలు చేశారు. అనంతరం ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీ రాములు, శ్రీ శివచందర్, శ్రీ సునీల్ గవాస్కర్, శ్రీ చంద్రశేఖర్, ప్రవీణ్, శ్యామా గౌడ్, శ్రావణ్, నవీన్, యశ్వంత్, హరినాథ్, సాయి, మధుర తదితరులు చింటూ, మింటు చరణ్ పాల్గొని తమ సహకారం అందించారు.25 ఏళ్లుగా కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను ఇదే భక్తిశ్రద్ధలతో భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని కాలనీవాసులు తెలిపారు.

# ఆదిభట్లలో ఘనంగా గణేష్ యూత్ ఆధ్వర్యంలో బడా గణేష్ నిమజ్జనం

## -మహిళల మహా హారతులతో భక్తి శోభ..-

## భక్తిశ్రద్ధలతో కొనసాగిన నిమజ్జన వేడుకలు

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల బస్‌స్టాప్ వద్ద ప్రతిష్ఠించిన గణేష్ యూత్ ఆధ్వర్యంలో బడా గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలు భక్తుల సందడితో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గణేశుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా మహా హారతి ఇచ్చి స్వామివారిని భక్తితో కొలిచారు. అనంతరం భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ గణనాథుడిని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు.యువత, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని భక్తి పాటలు, నినాదాలతో నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

తెలంగాణ మంజీరా

27 ఆదివారం, సెప్టెంబర్, 2026

# తెలంగాణ ట్రైబల్ లా కాలేజీలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

సంగారెడ్డి: తెలంగాణ ట్రైబల్ లా కాలేజ్ ఫర్ మెన్, సంగారెడ్డిలో ఈరోజు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కమ్ చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి శ్రీమతి జి. భవాని చంద్ర గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు పాల్గొన్నారు.లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ప్రారంభించిన అనంతరం జిల్లా న్యాయమూర్తి శ్రీమతి జి. భవాని చంద్ర గారు కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులకు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయ సేవాధికార సంస్థల విధులు, ఉచిత న్యాయ సహాయం, అర్హులైన వ్యక్తులకు అందించే న్యాయ సేవలు మరియు ప్రజలకు న్యాయం అందుబాటులోకి తీసుకురావడంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ప్రాముఖ్యత గురించి వివరించారు.ప్రతి పౌరుడికి న్యాయం పొందే హక్కు ఉందని, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరూ న్యాయ సహాయానికి దూరం కాకూడదని తెలిపారు. మహిళలు, పిల్లలు, గిరిజనులు, దివ్యాంగులు, వృద్ధులు, పేదలు మరియు ఇతర అర్హులైన వర్గాలకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే న్యాయ విద్యార్థులు కేవలం న్యాయ విద్యను అభ్యసించడమే కాకుండా, సమాజంలోని అణగారిన మరియు అవసరమైన వర్గాలకు న్యాయ సహాయం అందించడంలో సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు వారి హక్కులు మరియు బాధ్యతలపై సరళమైన భాషలో అవగాహన కల్పించాలని తెలిపారు.మధ్యవర్తిత్వం, లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలను అవసరమైన సమయంలో వినియోగించుకునేలా వారికి మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ, కళాశాలలో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు లీగల్ ఎయిడ్ క్లినిక్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని, ప్రజలకు న్యాయ అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ లా కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాస్ గారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి చైతన్య గారు, సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బి. సంజీవ రెడ్డి గారు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి ఘనంగా 131వ జయంతి వేడుకలు

### భూస్వామ్య దోపిడీకి ఎదురు నిలిచిన ధీరవనిత అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఐలమ్మ పోరాటం

### సమానత్వం, న్యాయం కోసం ఆమె ఆశయాలను కొనసాగించాలి భీమ్ ఆర్మీ అధ్యక్షులు సిద్దూ రావణ్

**జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :**

వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిధాయకమని భీమ్ ఆర్మీ అధ్యక్షులు సిద్దూ రావణ్ అన్నారు. శనివారం చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకొని రంజోల్ లో రజక సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ అధ్యక్షులు, శాంతి ఫౌండేషన్ చైర్మన్ సిద్దు రావణ్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరనారి అని కొనియాడారు. భూస్వామ్య దోపిడీ, అన్యాయానికి ఆమె ధైర్యంగా ఎదురు నిలిచారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అన్యాయం ఎదురైనప్పుడు వెనుకడుగు వేయకుండా హక్కుల కోసం పోరాడిన ఆమెను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఐలమ్మ ఆశయాలు నేటి తరానికి ధైర్యంగా నిలబడే స్ఫూర్తిని అందిస్తాయన్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ పట్టణ అధ్యక్షులు అలీమ్ హుస్సేన్, నాయకులు రాములు, విజయ్ కుమార్, ఆగమయ్య, బలరాం, బాల్రాజ్, రజక సంఘం

నియోజకవర్గ నాయకులు వెంకటేశం, పెంటన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలు, పోరాటాలను స్మరించుకున్నారు. ఐలమ్మ ఆశయాలను ప్రతి గ్రామానికి, ప్రతి తరానికి చేరేలా కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించాలి

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి వేడుకలను కోహెడ మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పిడిశెట్టి రాజు మాట్లాడుతూ.. దొరల దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ రైతాంగ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఆమె ధైర్యం, పోరాట పటిమను నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఐలమ్మ భూపోరాటం అనంతరం ప్రజలకు భూముల పంపిణీ జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో తంగళ్లపల్లి సర్పంచ్ బోయిని సంపత్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ పాము శ్రీకాంత్ నేత, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ఎర్ర కొమురయ్య, పిల్లి సత్యనారాయణ గౌడ్, బీసీ--ఎస్సీ--ఎస్టీ--మైనారిటీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ వేల్పుల జయశంకర్, ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాటలో రికార్డు ధరకు లడ్డు కైవసం చేసుకున్న పిట్ల మధు

**తెలంగాణ మంజీరా న్యూస్ :**

చిన్న శంకరంపేట మండలంలోని సూరారం గ్రామంలో శివాలయం వద్ద (హనుమాన్‌సేవ యూత్ )ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నిమజ్జనోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణపతి లడ్డు వేలం పాటలో పిట్ల నాగులు కుమారుడు పిట్ల మధు 52 వేల రూపాయల, రికార్డు ధరకు లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం గణపతి విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు , నృత్యాలు నిర్వహించి, నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో (హనుమాన్ సేవ యూత్) గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు ఉప సర్పంచ్ మల్లేశం,స్థానిక చిన్న శంకరంపేట ఎస్సై శివానందం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం..!

### సమాజ అభ్యున్నతికి ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :**

వీరనారి చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సామాజిక అన్యాయాలను ఎదురించి, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా ఆమె ప్రదర్శించిన ధైర్యం, ఆత్మవిశ్వాసం, పోరాట పటిమ ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. వెనుకబడిన తరగతుల విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, సహాయ అధికారులు అమర్ జ్యోతి, అమర్నాథ్, వసతి గృహ సంక్షేమ అధికారులు, టీఎన్జీవోస్ నాయకులు జావిద్ అలీ, రవి, రాష్ట్ర బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ పాటిల్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు నామాల నగేష్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు కూర వేణుగోపాల్, వివిధ కుల సంఘాల నాయకులు ఆశన్న గౌడ్, ఇప్పపల్లి నరసింహులు, కుమ్మరి సాయిలు, మాణిక్యం, జై లాల్ నాయక్, గోరుకంటి రమేష్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

### కాలినడకన, ఆటోలో తిరుగుతూ ఊరేగింపులను పర్యవేక్షణ

### రూ 21లక్షలకు వేలంలో లడ్డు దక్కించుకున్న జగ్గారెడ్డి

**సంగారెడ్డి తెలంగాణ మంజీరా న్యూస్ :**

జిల్లా కేంద్రం సంగారెడ్డి పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాల ఊరేగింపులను జగ్గారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఊరేగింపు మార్గాల్లో కాలినడకన, ఆటోలో తిరుగుతూ పరిస్థితులను పరిశీలించిన జగ్గారెడ్డి.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా తనదైన శైలిలో చర్యలు చేపట్టారు. పోలీసు, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా పర్యవేక్షించారు. నిమజ్జనోత్సవాల్లో జగ్గారెడ్డి తన భార్య నిర్మల, కుమార్తె జయ చైతన్య రెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డితో పాటు ఇతర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. భక్తులతో మమేకమవుతూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి నుంచి ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమాలను శనివారం తెల్లవారు జామున 6 గంటల వరకు కింది బజార్ చెరువు వద్ద జగ్గారెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వినాయక విగ్రహాలు వరుసగా నిమజ్జనం అయ్యేలా అధికారులు, నిర్వాహకులతో సమన్వయం చేశారు. నియోజకవర్గ ప్రజల పక్షాన చైతన్య యువజన సంఘం నిర్వహించిన లడ్డూ వేలంలో జగ్గారెడ్డి పాల్గొని రూ.21 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. నియోజకవర్గ ప్రజల తరఫున ఈ లడ్డూను వేలంలో పొందినట్లు ఆయన తెలిపారు. నిమజ్జన వేడుకల్లో ప్రముఖ గాయకుడు జంగి రెడ్డి ఆలపించిన భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, బ్యాండ్ ట్రూప్స్ ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పట్టణంలోని ప్రధాన వీధుల్లో భక్తుల సందడి నెలకొనగా, ఉత్సవ వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి.

# పట్టణమంతా గణపతి బప్పా మోరియా

### జిల్లా కేంద్రంలో వినాయకుని ఘనంగా శోభయాత్ర

### వినాయక నిమజ్జనం కార్యక్రమంలో సంబరాలు

**సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ కల్వకుంట చత్రపతి యువజన సంఘం యూత్ పర్యవేక్షణలో వినాయకుని 12 రోజులు పూజలు నిర్వహించి గణనాథునికి ఘనంగా వినాయక నిమజ్జనం కల్వకుంట లో డప్పు చప్పళ్ళు, విద్యుత్ కాంతులతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ భజన చేస్తూ ఆట ఆడుతూ పాడుతూ బయలుదేరి ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు. గణపతి నిమజ్జన కార్యక్రమం ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజులపాటు అనేక రూపాలలో సేవలు అందుకున్న గణనాథుడు చివరి రోజు ఆటపాటలతో కోలాటలతో సాంస్కృతి యూత్ సభ్యులు భక్తులను అలరించారు. నియమ నిష్ఠలతో గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా జరుగాయి. జిల్లా కేంద్రంలో గణనాథుని శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. విగ్నేశ్వరుడు పట్టణ ప్రజలందరు ఆయు ఆరోగ్యాలు సుఖశాంతులు ఇవ్వాలని సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు చేస్తూ గణపతి బొప్పా మోరియా అంటూ చిన్నారులు ఆట పాటలతో భక్తులు ఉత్సాహంగా వినాయక నిమజ్జనం అడుగడుగునా భజనలు, చేస్తూ వినాయకుడిని దర్శించుకున్నారు. లడ్డు వేలం పాటలో కురుమయ్య శ్రీనివాస్ రూ. 4 లక్షల 50 ఒక్క వెయ్యి పలికిన లడ్డు కాలనీవాసులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.